క్లుప్తంగా

ఎమ్మెల్యే బుర్రాకు సన్మానం

కనిగిరి రూరల్: వినియోగదారుల సమస్యలపై తక్షణం స్పందించి మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విద్యుత్ ఉద్యోగులు స్థానిక వైఎస్సార్ భవన్‌లో వైఎస్సార్ విద్యుత్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శనివారం కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ లో ఓల్టేజీ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పట్టణంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక నివేదికలు తయారు చేసి ఇవ్వాలన్నారు. వైఎస్సార్ విద్యుత్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఎస్ మల్లికార్జునరెడ్డి, డివిజన్ నాయకులు వెంకటయ్య నాయుడు, ఎస్కే లతీఫ్, నాగరాజు, ఖాదర్ బాషా, ప్రసాద్, చిన్నపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

టంగుటూరు: మండలంలోని కారుమంచి సచివాలయం పరిధిలోని ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు ఉదయం 07:30 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

టంగుటూరు: వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలకు గురవ్వకుండా ఉంటారని ఒంగోలు డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి అన్నారు. స్థానిక టోల్ ప్లాజా వద్ద శనివారం నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. అతివేగం, హెల్మెట్, సీటు బెల్టు లేకుండా వాహనాలు నడపటం వలన ఎక్కువ మంది మృతి చెందుతున్నారని తెలిపారు. అనంతరం వాహనాలకు రేడియం స్టిక్కర్లు అంటించారు. ఎస్సై ఖాదర్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరిలో వర్షం

కనిగిరి రూరల్: కనిగిరి ప్రాంతంలో శనివారం రాత్రి ఒక మోస్తారు వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గింది. వర్షం ధాటికి పట్టణంలోని శివారు ప్రాంతాల్లో గల మట్టిరోడ్లు చిత్తడిమయంగా మారాయి.

ఎంఈఓలకు సన్మానం

కనిగిరి రూరల్: విద్యా రంగంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్ర స్థాయిలో మరింత విస్తృతంగా అమలు చేసేందుకు అందరంగా సమష్టిగా పనిచేద్దామని వైఎస్సార్ టీఎఫ్ నాయకుడు కొండ్రెడ్డి వెంకటరెడ్డి, చిన్నా, నాగేశ్వరరెడ్డిలు అన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ-1, ఎంఈఓ-2లు జె. ప్రసాద్‌రావు, యు నారాయణరెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ నాయకులు ఇంకొల్లు వెంకటేశ్వరరెడ్డి, కేవీ రమణారెడ్డి, దస్తగిరి, రంగా, వై సురేష్, వై కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, జి.సుబ్బారెడ్డి, వై గోవిందరెడ్డి, ఎస్కే షరీఫ్, జి.వెంకటరెడ్డి, వి.కొండారెడ్డి, ఎస్కే నజీర్, వై రాజశేఖరరెడ్డి, డి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి

హనుమంతునిపాడు: రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏడీఏ ఈ.వెంకటరమణ అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో వీఏఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేవైసీ చేయిస్తేనే పీఎం కిసాన్ పథకం నిధులు బ్యాంకులో జమవుతాయని తెలిపారు. కౌలు కార్డులేని రైతులకు కౌలు కార్డులు చేయించాలన్నారు. సీజన్ ప్రారంభం కాకముందే ఎరువులు, విత్తనాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అవసరమైన రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, కందులు, రాగులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఏఓ గోపీక్రిష్ణ, హెచ్‌ఎం ఎం అంజలీబాయి, వీఏఏలు ఏ .కాశయ్య, రబ్బాని, కొండలు, నవ్య, భారతి, సాయి పాల్గొన్నారు.

మెనూ సక్రమంగా అమలు చేయాలి

హనుమంతునిపాడు: జగనన్న గోరు ముద్దలో భాగంగా మధ్యాహ్న భోజనంలో మెనూ తూచా తప్పకుండా అమలు చేయాలని కాంప్లెక్స్ చైర్మన్, జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల హెచ్‌ఎం జీవీ సురేష్‌బాబు కుకింగ్ ఏజెన్సీలకు సూచించారు. స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.

మాలకొండ ఆదాయం రూ.13,70,801

వలేటివారిపాలెం: మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.13,70,801 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.26,520, తలనీలాలు రూ.55,850, ప్రత్యేక దర్శనం రూ.2,69,700, లడ్డుప్రసాదాలు రూ.2,02,350, అన్నదానం రూ.3,30,611, రూమ్‌అద్దెలు రూ.30,040 ఇలా వివిధ విరాళాలు కలిపి రూ.13,70,801 వచ్చినట్లు పేర్కొన్నారు.

అన్నదాతకు అండ..!



రైతు భరోసా కేంద్రం



ఆర్బీకేల ద్వారా రైతులకు యంత్ర పరికరాలు అందజేస్తున్న వ్యవసాయాధికారులు (ఫైల్)

- గ్రామస్థాయిలో రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఆర్‌బీకేలు
- విత్తనం నుంచి విక్రయం వరకు..
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

లింగసముద్రం: అందరి ఆకలి తీర్చే అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ప్రవేశపెట్టింది. ఈ ఆర్‌బీకేలతో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు రైతుల ముంగిటకే వచ్చి చేరుతున్నాయి. నిత్యం రైతులకు సాయంగా నిలుస్తూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

ఆర్‌బీకేలతో విప్లవాత్మక మార్పులు

మండలంలో 5,984 మంది రైతులు ఉన్నారు. 16 పంచాయతీల్లో 13 ఆర్‌బీకేలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల ద్వారా నిత్యం రైతులకు సేవలు అందుతున్నాయి. గతంలో విత్తనాలు, ఎరువులకోసం రైతులు రోజుల బడి మండల కేంద్రాల్లో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. శ్రమకోర్చి పంటలు పండించినా గిట్టుబాటు ధర లభించక దళారుల పాలయ్యేది. మరోవైపు సబ్సిడీ, వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను రైతుల పేరిట పచ్చనేతలే హాంఫట్ చేసేవారు. ఇదంతా ఆనాటి టీడీపీ పాలన పరిస్థితి. అయితే వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రతి పంచాయతీలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనాలు మొదలు ఎరువులు, వ్యవసాయ పనిముట్లు మొదలైనవన్నీ రైతుల ముంగిటకే చేరుస్తోంది.

రైతుల చెంతకే సేవలు

గతంలో మండల కేంద్రం స్థాయికే పరిమితమైన వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశుసంవర్థక శాఖలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా గ్రామీణస్థాయికి విస్తరించింది. రైతులకు సాంకేతికత బదలాయింపు, దిగుబడుల నాణ్యత పెంపు, ఆధునిక పరికరాల వినియోగం, రాయితీపై ఎరువులు, విత్తనాలు, రసాయన రహిత సేద్యం, రాయితీ పరికరాలు, వైఎస్సార్ బీమా ఇలా అన్ని దశల్లోనూ రైతులకు చేదోడుగా మారాయి. దుక్కుల నుంచి పంట విక్రయం వరకు అన్ని స్థాయిల్లోనూ ఆర్బీకేలు రైతులకు అండగా నిలుస్తున్నాయి. సీజన్‌కు తగిన పంటలసాగు, దుక్కి తయారీ, విత్తనాలు ఎంపిక సమగ్ర సస్యరక్షణ, నూర్పిడి వంటి అంశాలపై డిజిటల్ లైబ్రరీలు, ముద్రిత సమాచారానికి ఆర్బీకేలు కేంద్రాలుగా మారాయి. ఆధునిక వ్యవసాయంపై ఎప్పటికప్పుడు శిక్షణ పొందుతున్న ఆర్బీకే సిబ్బంది రైతులకు ఆయా సాంకేతికతను, విజ్ఞానాన్ని బదిలీ చేస్తున్నారు. వ్యవసాయ సలహా మండలి ఏర్పాటుతో స్థానిక పరిస్థితులకు అవసరమైన విత్తనాలు, పరికరాలు ఆర్బీకేలో సమకూర్చుకుంటున్నాయి. ఉత్తమ పనితీరుతో బహుళ ప్రయోజనాల కేంద్రాలుగా మనరైతుల మన్ననలతో పాటు ఇతర రాష్ట్రాల, దేశాల రైతుల ప్రశంశలు అందుకుంటున్నాయి. ఆర్బీకేల అధ్యయనం చేసిన కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు అక్కడ కూడా ఇదే తరహా కేంద్రాల ఏర్పాటుకు సమాయాత్తం అవుతున్నాయి.

రైతులకు యంత్ర సాయం

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు లక్షల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. గ్రామ స్థాయిలో ఆరుగురికి తక్కువ కాకుండా రైతులు ఓ గ్రూపుగా ఏర్పడి వీటిని పొందవచ్చు. ఎస్సీ, ఎస్టీ రైతులైతే ఒక్కొక్కరికి కనీసం ఎకరం సొంత పొలం ఉండాలి. బీసీ, ఓసీ రైతులైతే ఒక్కొక్కరికి రెండెకరాల సాగు భూమి ఉండాలి. ఇలాంటి వారితో ఏర్పడే గ్రూపునకు రూ.15 లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పించి వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందించాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.యంత్ర పరికరాలకు అయ్యే వ్యయంలో 10 శాతం రైతుల బృందం చెల్లిస్తే 50 శాతం సహకార బ్యాంకు రుణంగా ఇస్తుంది. మిగతా 40 శాతం రాయితీ వర్తిస్తుంది. ఈ యంత్రాన్ని రైతులు తమ సాగు అవసరాలకు వినియోగించుకోవచ్చు. సమీప రైతులకు అద్దెకు ఇస్తూ ఆదాయాన్ని పొందవచ్చు.

ఆర్‌బీకేలు ఎంతో ఉపయోగకరం



ఆర్బీకేల పుణ్యమా అని వ్యవసాయ దాని అనుబంధ శాఖల్లో వస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు తెలుస్తున్నాయి. గతంలో రాయితీ పథకాలు కొందరికే అందేవి. ఇప్పుడు ఆర్బీకే సిబ్బంది, వలంటీర్లు విస్తృత ప్రచారం చేస్తుండడంతో ఎవరైనా వాటిని అందుకునే అవకాశం దొరికింది. సీజన్‌కు ముందుగానే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంటున్నాయి.

– ఉప్పుతి బాబు, రైతు, వాకమళ్లవారిపాలెం

రైతులకు అండగా ఆర్‌బీకేలు



రైతు భరోసా పథకం మా లాంటి సన్న, చిన్నకారు రైతులకు అండగా నిలుస్తోంది. పంటల సాగుకు మందే పెట్టుబడి సాయం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుండడంతో అప్పులు చేయాల్సిన అవసరం ఉండదు. ఆర్బీకేల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు బాగున్నాయి. జగనన్న పాలనలో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.

– గోగుల గురుచంద్, రాళ్లపాడు,



ఇంటింటికీ పర్యటిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- అర్హులకు సంక్షేమ పథకం అందలేదని ఫిర్యాదు చేస్తే ఉపేక్షించను
- ప్రతి ఇంటిని జల్లెడ పట్టి పథకాలు, ధ్రువీకరణ పత్రాలు అందచేయండి
- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ధ్రువీకరణ పత్రాల మంజూరు, సంక్షేమ పథకాల లబ్ధిలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉపేక్షించేది లేదని, తక్షణ చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని 1,4వ సచివాలయ పరిధిలోని వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఇంటిని జల్లెడ పట్టి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉన్నత ఉద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సచివాలయ పరిధిలో ఏ ఒక్క అర్హుడు తనకు అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేసినా ఆ సచివాలయ వెల్ఫేర్, వీఆర్వోలపై తక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సచివాలయ అడ్మిన్‌లు ప్రతి అర్జీని బాధ్యతగా పరిశీలించాలన్నారు. కుంటి సాకులతో, నిర్లక్ష్యంతో తప్పించుకోవాలని చూసినా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినా తగిన మూల్యం చెల్లించాల్సి వస్తోందన్నారు. నిజంగా అర్జీదారుడు అనర్హుడు అయితే అతనికి పూర్తి స్థాయిలో అర్థమయ్యేలా వివరించాలన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయం పనిచేసి, చిన్న చిన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించి, సాధ్యమైనంతవరకు న్యాయం చేయాలన్నారు. వలంటీర్లు ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాల, ధ్రువీకరణ పత్రాల అర్జీలను స్వీకరించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, సచివాలయ అధికారులు, వలంటీర్లు, గృహ సారథులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ధ్రువీకరణ పత్రాల మంజూరులో వీఆర్వోలు నిర్లక్ష్యం, తప్పించుకునే ధోరణి వీడి సాధ్యమైనంత వరకు పనిచేయాలని ఆదేశించారు. తొలుత స్థానిక వార్డు కౌన్సిలర్లు రామన బోయిన ప్రశాంతి శ్రీను, వేల్పుల వెంకటేశ్వర్లు, తమ్మినేని సుజాత, పాతిరెడ్డి రాజారెడ్డి, నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, షరీఫ్, జానీ, శ్రీహరి, అచ్చాల శ్రీను, సుబ్బారెడ్డి, చంటి తదితరులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ మాణిక్యరావు, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలానీ, కౌన్సిలర్లు దేవరాజ్, శ్రీ రాం సతీష్, అబ్రహం లింకన్, దాసరి మురళీ, వెంకటయ్య, షఫీ ఆజాద్, పులి శ్రీనివాసులరెడ్డి, రాజేష్, మన్సూర్, పాతకొట్టు రమణారెడ్డి, చింతంగుంట్ల కిషోర్, రామసుబ్బారెడ్డి, ఖాశిసా, యూత్ నాయకులు మాలీ, బాలాజీ, టి.శ్రీరాములరెడ్డి, నాగూర్‌బీ, భారతి, సచివాలయ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో ప్రజాప్రతినిధులు పాల్గొనండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



ముప్పాళ్లలో వివరాలు సేకరిస్తున్న వలంటీర్లు, నాయకులు



నుచ్చుపొదలో యాప్‌లో నమోదు చేయిస్తున్న ఎంపీపీ లక్ష్మి

- నూరుశాతం పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

కనిగిరి రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమంలో పట్టణ, గ్రామ, వార్డు, మండల స్థాయిలో ప్రజా ప్రతినిధులంతా విధిగా పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజులపాటు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో అన్ని సచివాలయ పరిధిలో ప్రజాప్రతినిధులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అర్హత ఉండి ఏదైనా ధృవీకరణ ప్రతం లేక పథకాలు రాకపోతే వారిని గుర్తించి, జగనన్న సురక్షా కార్యక్రమంలో ఎటువంటి ఫీజు చెల్లింపులు లేకుండా ధ్రువీకరణ పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు నూరుశాతం పథకాలు అర్హులకు అందచేయాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలుంటే క్షేత్ర స్థాయిలో సచివాలయ అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించి, అర్హులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీను, వైస్ ఎంపీపీలు తిరుపతిరెడ్డి, జి.ధనుంజయ్, గంగసాని హుసేన్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీలు గాయం బలరాంరెడ్డి, భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, జయరెడ్డి, చింతంగుంట్ల కిషోర్, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, జి.అబ్రహం లింకన్, వేల్పుల వెంకటేశ్వర్లు, తమ్మినేని సుజాత, దాసరి మురళీ, మన్సూర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం దాసరిపల్లి గ్రామంలో వలంటీర్లకు, గృహ సారథులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌పార్టీ యూత్ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ భవనం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి అందించాలన్న ఉద్దేశంతో కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. కుందురు నారాయణరెడ్డి, శెట్టి వెంకటేశ్వర్లు, పప్పుల రవి, చెన్నయ్య సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పీసీపల్లి: మండలంలోని వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని తలకొండపాడు, ముద్దపాడు పంచాయతీలో నిర్వహించిన వలంటీర్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి వారి సమస్యలు తెలుసుకోవాలని, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకోవాలన్నారు. ముద్దపాడు సర్పంచ్ మూలె రాజశేఖర్‌రెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

పామూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం మండలంలోని రావిగుంటపల్లి, నుచ్చుపొద సచివాలయాల పరిదిలో ప్రారంభించారు. ఈసందర్భంగా వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హతఉండి పొందలేని వారు నమోదుచేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని, అలసత్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యేసురత్నం, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, కో ఆప్షన్ నాయబ్ రసూల్, ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, జె.గోవిందయ్య, పంచాయతీ కార్యదర్శి కె.క్రిష్ణమూర్తి, వీఆర్‌ఓ రఫి, రమణారెడ్డి, సర్పంచ్ పిన్నిక వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబ శ్రేయస్సు జగనన్న లక్ష్యం

పొన్నలూరు: గ్రామాల్లోని ప్రతి కుటుంబ శ్రేయస్సే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను గుర్తిస్తున్నారు. కుటంబానికి అవరమైన 11 రకాల పత్రాలను మంజూరు చేస్తారన్నారు. చేవూరి పద్మనాభ రెడ్డి, కూనం బ్రహ్మ రెడ్డి, కూనం చిన బ్రహ్మ రెడ్డి, వాసుపల్లి మహేంద్రరెడ్డి, దేవరపల్లి హరికృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

టంగుటూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి నారదముని తెలిపారు. సూరారెడ్డిపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- నాలుగేళ్లలో సంక్షేమ పథకాలకు రూ.2 లక్షల కోట్లు అందజేత
- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల ద్వారా రూ.2 లక్షల కోట్లను పేద, బడుగు బలహీన వర్గాలకు అందించినట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. సీఎస్‌పురం మండలం చింతపూడు నాగులవరం సచివాలయంలోని కంభంపాడులో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ నవరత్నా పథకాలతో అర్హత కల్గిన ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలను ఆదుకున్నారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందచేస్తూ దేశంలో ఆదర్శ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి తనను తిరిగి ఎమ్మెల్యేగా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరలా సీఎంగా చేయాలని కోరారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను లబ్ధిని వివరించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీను, సర్పంచ్ మర్రి రామయ్య, మురాజీ, వసంత కుమార్, బైరెడ్డి తిరుపతిరెడ్డి, జయరెడ్డి, భువనగిరి వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, వీరాంజనేయులు, వేల్పుల నారాయణ, జూజుల తిరుపాలు, మితికల గురవయ్య, దాసరి మాధవరావు, జయమ్మ, ఆంటోని, చిరంజీవిలు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పి. రమణయ్య, సాగిశెట్టి వాసు, పందిళ్ల ఎల్లయ్య, మోహన్‌రెడ్డి, రాజేష్, నాగేశ్వరరావు, ఎల్‌ఐసీ అంజనేయులు, అద్దంకి రమణయ్య,మిరయం వెంకటేశ్వర్లు, బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావిప్లవం

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లల్లో విద్యావిప్లవం మొదలైందని నేరేడుపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అంజనీదేవి అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదోతరగతిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం పూర్వ విద్యార్థులతూ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో 581మార్కులు సాధించిన ముప్పూరి స్పందన, 10వ తరగతి ఉత్తమ మార్కులు సాధించిన వారికి పూర్వ విద్యార్థి చాగం రెడ్డి కొండారెడ్డి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ.50వేలు అందజేశారు. వీరిని పాఠశాల సిబ్బంది , గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓలు దాసు ప్రసాద్, ఆర్ శ్రీనివాసులు, రామిరెడ్డి, బొర్రారెడ్డి, ఓకేరెడ్డి పాల్గొన్నారు.

హైవే సమస్య పరిష్కరించాలని వినతి



కలెక్టర్ దినేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం

కనిగిరి రూరల్: పట్టణంలోని నేషనల్ హైవే(బైపాస్) రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం కలెక్టర్ దినేష్‌కుమార్‌కు వినతి పత్రం అందచేశారు. ఒంగోలులోని కలెక్టర్ చాంబర్‌లో శనివారం కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలోని బైపాస్ రోడ్డు నిర్మాణం ఆగిపోవడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగి ఇబ్బందుతు పడుతున్నట్లు వివరించామన్నారు. రోడ్డు నిర్మాణ మార్గంలో కోల్పోతున్న భూ, స్థల బాధితుల సమస్యలను పరిష్కరించి పనులు వేగవంతంగా జరిగేలా తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణం చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు వెల్లడించారు. తొలుత కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మున్సిపల్ చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశంలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎస్కే లతీఫ్, న్యాయవాది నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ఇంకొల్లు వెంకటేశ్వరరెడ్డి, ఎస్కే మీరావలి, తిరుపతయ్య, పెద్దన్న, నాగరాజు, బాషా, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ సకాలంలో పూర్తి చేయాలి



మాట్లాడుతున్న డీఎస్ఓ ఉదయ్‌భాస్కర్

పామూరు: రేషన్ పంపిణీని ఎండీయూ ఆపరేటర్లు నిర్దేశిత సమయంలో నూరుశాతం పూర్తిచేయాలని డీఎస్ఓ ఉదయ్‌భాస్కర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో శనివారం పామూరు, సీఎస్‌పురం మండలాల రేషన్‌డీలర్లు, ఎండీయూ ఆపరేట్లతో సమావేశం నిర్వహించారు. డీఎస్ఓ మాట్లాడుతూ రేషన్ దుకాణం నిర్వాహకులు సమయపాలన పాటించి స్టాకును ఎండీయూ ఆపరేటర్లకు ఇవ్వాలన్నారు. ఎల్‌ఎంఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణానికి బియ్యం తెచ్చుకునే సమయంలో విధిగా తూకాలు సరిచూసుకోవాలన్నారు. ఎండీయూ ఆపరేటర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. తహసీల్దార్ సురేష్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు నిబంధనలు పాటించి రేషన్ సరుకులు పంపిణీచేయాలన్నారు. సివిల్‌సప్లయిస్ డీటీ షేక్.సమీఉల్లా, రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు పాల్గొన్నారు.

అంటువ్యాధుల నివారణకు కృషి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కీర్తి

పొన్నలూరు: అంటు వ్యాధులైన క్షయ, కుష్టు రోగాల నివారణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీహెచ్‌సీ డాక్టర్ ఉన్నం కీర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. ఈ నెల 26 నుంచి జూలై 17 వరకు ఇంటింటి ప్రచారం చేపట్టి క్షయ, కుష్టు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే వారికి స్థానిక పీహెచ్‌సీలో ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీఓ వై. భాగ్యవతి, జిల్లా వైద్య సిబ్బంది సురేష్, నిషార్, ఎంఈఓ రవిచంద్రబాబు పాల్గొన్నారు.

జరుగుమల్లి (సింగరాయకొండ): కుష్టు వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించి వారిని వ్యాధి బారి నుంచి రక్షించాలని ప్రభుత్వ వైద్యాధికారి సీహెచ్ సరస్వతి సూచించారు. జరుగుమల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం కుష్టు వ్యాధి నివారణపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీహెచ్‌ఓ పి. వెంకటేశ్వరరావు, ఆశ పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గేదె మృతి

మర్రిపూడి: విద్యుదాఘాతానికి చూడి గేదె మృతి చెందిన సంఘటన కాకర్లలో గురువారం రాత్రి జరిగింది. జి. వెంకటేశ్వరరావు మేపుకోసం పొలం తోలాడు. గ్రామశివారులో మేస్తున్న చూడి గేదెకు ట్రాన్స్‌ఫార్మర్ తగలడంతో మృతి చెందింది. దీని విలువ సుమారు రూ. 40 వేలు ఉంటుందని వెంకటేశ్వర్లు తెలిపాడు.

50 పొగాకు బేళ్లు తిరస్కరణ

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో 50 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కారుమంచి రైతులు వేలానికి 1040 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 990 కొనుగోలు జరిగాయి. 50 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. గరిష్ట ధర రూ. 245 కాగా, కనిష్ట ధర రూ. 160 పలకగా, సరాసరి రూ. 239. 26 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 33 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.